చిన్నకథ :

# జవాబుచెప్పేది ఎవరు?

రచన: శ్రీమతి వాసిరెడ్డి

ఆరోజు చిన్న ప్రపంచం. ఏ ప్రాధ్యేయమూ చిహ్నాలూ తిండావేసి దేవప్రార్థనలు. జీవితపులోతులు తెలియని చిన్న తనంలోనే బ్రహ్మచర్యం స్వీకరించిన యువతులు - శ్రీలు. వారి ఆధ్యాత్మిక నడుపబడే కాన్వెంట్ ఆవరణ అది.

కాలేజిగంట మ్రోగింది. పాడాపుడిగా అప్పుడే కాన్వెంట్ ఆవరణలో అడుగుపెట్టింది. రోజూ ఆలస్యంగా తప్పరాని నిర్మలకు 'ఏమండీ' అని మగగొంతుకొకటి వినిపించింది. తమని ఆగిపోయింది. నిర్మల, ఈ జీవ సమాధిలో పలికివచ్చి పలకరిస్తున్న అతడెవ్వరా అనుకొంటూ.

'నేనూ బందరు హిందూ కాలేజీలో చదివాను? మీకు సీనియర్' అన్నాడతడు. నిర్మలకూ ఆ ముఖాన్నెప్పుడో చూచినట్లనిపించింది.

'మీరు కాలేజీలో బాగా ఫార్వర్డ్‌గా వుండేవారట' అంటూ ప్రారంభించాడతడు.

తమంతవాళ్ళకు నా తలపక కొంచెం ఆలస్యమైతే చెంప్లీమీద నుంచో బెట్టే 'మదర్' బెడదలో, నిర్మలకు త్వరపెడుతున్నది. మగవాడితో మాట్లాడితేనే ఏ అర్థము సంబంధాన్నో అంటగట్టే ఆ కూపస్థ మండూకాల నోటిదురుసుతనం, అమాయకుడలోనూ నానాధోరణి కళవళ పెడుతున్నది.

'ఏం కావాలండీ' ప్రశ్నించింది నిర్మల.

'ఏం లేదండీ చిన్న సాయం చేయాలి. ఇతను మీ కాలేజీలోనే చదివాడు. చాలా బుద్ధిమంతుడు. కాస్త మీ ప్రిన్సిపాల్‌గారికి పరిచయం చేయండి' అంటూ ప్రక్కనేవున్న మరో యువకుడిని చూపాడు.

ముఖం చూచినట్లే గుప్త తగిలినంత మాత్రంతో ప్రిన్సిపాల్ దగ్గర తనను బుద్ధిమంతుడని చెప్పి పరిచయం చేయమంటున్నందున 'పశేమిటని' ప్రశ్నించింది నిర్మల.

'జాలం పనిలేదండి. నా మిత్రుడు కోసం చేసూ వచ్చాను' అన్నాడు.

'దేనిని గురించి' అంది నిర్మల.

'మీ కాలేజీలో ఉమఅని ఓ అమ్మాయి వుంది. ప్రేయిసింగు చదువుతూంది; పెండ్లయినమ్మాయి" అన్నాడతడు.

ప్రేయిసింగ్ విద్యార్థినులలో పెండ్లయినబాల్లు నలుగురో, అయిదుగురో వున్నారు ఎర్రగా, సన్నగా, తీగలా వుండే ఉమ నిర్మల దృష్టికి వచ్చింది.

'ఉషా! తెలుసాండీ' అంది నిర్మల.

'ఆ నుంచున్నతను నా మిత్రుడని చెప్పాను గదండీ! వాడే ఉమ భర్తండి. ఉమ అతన్ని వదలి పెట్టేసింది. ఆ విషయాన్ని గురించి మీ ప్రిన్సిపాల్ గారితో మాట్లాడుదామని వచ్చాం' అన్నాడు.

పాటియవతి జీవితసమస్యను అంత తేలికగా మాట్లాడటం నిర్మలకు బాధ పేసింది.

కుటుంబ విషయాలను యిక్కడ ఎందుకండి! ఇండ్లదగ్గ తల్లిదండ్రులో, యితర పెద్దలో కూర్చొని మాట్లాడుకోవాలిగాని— ప్రిన్సిపాల్ గారికి చెప్పడమెందుకు?" అని ప్రశాంతంగా నే చెప్పింది నిర్మల.

అయినా, ప్రిన్సిపాల్‌కు పూర్తిగా చెప్పాలనే నిలబడ్డారు వాళ్ళు. వాళ్లు వచ్చింది ఉమను అల్లరి పెట్టటానికే నని పించింది నిర్మలకు.

ముఖ పరిచయం గూడా సరిగాలేని మిత్రులను గురించి ప్రిన్సిపాల్ కు నేనేమీ చెప్పలేను! అని క్లాసుకు వెళ్ళిపోయింది నిర్మల - మూడోగంట మ్రోగటంతోటే.

క్లాసులో కూర్చున్నా నిర్మల బుర్ర నిండా ఉమను గురించిన ఆలోచనలే! ఉమ కూర్చునే పీటువంక చూస్తే ఉమ లేదు. ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళి వుంటుంది. కాలేజీలో జేసిన క్రొత్తలో విద్యార్థినులు ఉమను గురించి వింతగా మాట్లాడుకోవటం నిర్మల స్మృతిపథంలోకి వచ్చింది.

* * *

హాస్టల్‌లో డైనింగ్ బల్లలచుట్ట అంతా భోజనాలకు కూర్చున్నారు.

'నిర్మలా, ఆ అమ్మాయి నీ చూడు! అంది ప్రక్క నేకూర్చున్న అరుణ ఉమను చూపుతూ. హాస్టల్లో ఏం జరిగినా అరుణ దృష్టికి రాకుండా వుండటమన్న మన్నేలేదు. ఏ సమాచార కేంద్రంలోనో పనిచేయటానికి తగినదా అరుణ.

'ఆ, అమ్మాయి పెండ్లయిందట'అంది. 'అయితే దానిలో విశేషం ఏముంది.రేపు నీ పెండ్లి కాదూ' అంది నిర్మల

'మెడలో మంగళసూత్రం లేదు.' అంది అరుణ. ఊహు నీ పరిశీలనా శక్తికి మెచ్చుకొని ఒక మెడల్ యిస్తాం లే, అయితే ఏ మంటావు దానికి ఏదో కారణము వుంటుందను కొంటా? అందుకొంది నిర్మల.

'నా మీద కోపం ఎందుకమ్మాయ్. అంతా ఆ ఉమను గురించే మాట్లాడుకొంటున్నారు. కొందరేమో ఆ అమ్మాయి భర్తను వదిలేసిందంటున్నారు. కొందరేమో కిమ్మాయినిస్టు అమ్మాయిగా బోలు మంగళసూత్రం లేదు అంటున్నారు.'

(గాడ్యుయేట్లము అయిలే ఏం? ఎప్పుడూ అమ్మలక్కలకబుర్లే! అనుకొని భోజనాలకు వుపక్రమించాయి.

* * *

దసరా సెలవులైపోయినవి. ఇండ్లకెళ్ళిన విద్యార్థినులంతా తిరిగి వచ్చారు. కోకొల్లలుగా కబుర్లతో ఉమనుగురించి యింకా సమాచారం సేకరించుకొచ్చింది అరుణ.

'ఆ అమ్మాయి క్యవహారం కర్ణయిమాక్సు కళ్ళిందట.' ఇంకా ఏమేమో చెప్పింది.

* * *

నిర్మల, ఉమ, అరుణ, శాంత ఒకే గదిలో వుండేవాళ్లు. నిర్మలకు - అరుణ సాధారణ స్నేహితురాలు. శాంతకు ఇతర నొడవలేవీ పట్టేవి కావు. ఎప్పుడూ తిన చదువేమో, తపేమో - పుస్తకాలతోకు సీపడుతుండేది.

ఏమైనా కాస్త భారీ దొరికితే ప్రిన్సిపాల్‌తో ఇన్నకాలాడటానికి కాన్వెంటు కాస్తేది. ఉమ చివరిటరమ్‌లోనే ఆగదిలో చేరింది. చాలా కలుపుగోలుతనంగల అమ్మాయి. ఎప్పుడూ వుషాగావుండేది. ఉమతో నిర్మలకు స్నేహం కుదిరింది.

అరుణ మాత్రం ఉమను కాస్త అసహ్యంగానే చూసేది. మొగుడిని వదలి పెట్టింది. రంగు రంగుల పిల్కా చీరలు కట్టుకొంటుంది. టింగురంగా అంటూ తిరుగుతుంది!అనిఅంటుండేది ఉమనుభర్త వదలి పెట్టాడో, లేక ఉమే భర్తనువదలి పెట్టిందో - ఆ విధంగా ఎందుకో జరిగిందో - అరుణకూ తెలియదు; మరెవరికీ తెలియదు. అయితే ఒకటిమాత్రం నిజం. ఉమకూ, ఆ మిత్ర భర్తకూ ఏమీ సంబంధం లేదన్నదు. అలా కావటానికి కారణమె వరైనా కానివ్వండి. ఉమ శ్రీ కాబట్టి ఆమె విచారానికి వారసురాలు కావాలి. ఎప్పుడూ దిగులుగా వుండాలి. మాసిన చీరలు కట్టుకోవాలి. అప్పుడుగాని లోకం సానుభూతితో చూడలేదు

మూర్తీభవించిన శోకదేవతను బోలి కనిపిస్తే మహాపతివ్రత అటుంటీ లోకం. జరిగిన దానికి వగస్తూ కూర్చోక, భవిష్యత్ జీవితానికి పునాదులు వేసుకొంటుంటే ఎలాసహించగలదీ సమాజం?

ఆరోజు ఆదివారం. సాయంత్రమైంది. అరుణ తలంటు స్నానానికి క్రింది అంతస్తుకు వెళ్ళింది. శాంత బయటి పోర్టికోలో సైకాలజీతో కుస్తీ పడుతోంది.

ఉమ, నిర్మల రూమ్‌లో మిగిలారు. నిర్మలా అలా క్రిందికిపోయి ఆ పచ్చికలో కొంచెం సేపు కూర్చొనివద్దాం'అంది ఉమ. సరేనంటే, సరేనుకొని ఇద్దరూ క్రిందికి వెళ్ళారు. ఆరుబయట పచ్చికలో కూర్చున్నారు.

ఉమ ఆకాశంవంక చూస్తోంది.ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తోంది.

ప్రహరీగోడప్రక్క కో జామచెట్టుంది, పండబారిన జామకాయొకటి నిర్మలకంట బడింది. చెట్టుదగ్గర కెళ్ళింది. ఆకాయి కోసింది.

అంతలోనే ఎవరమ్మా జామకాయలు కోస్తోంది? అని కేకవేసింది, హిందీలో అని వాడు పేరుబొందిన హాస్టలు మాట్రిను. ఆకేకవిని నిర్మల మరోకాయ కూడా కోసింది - మాట్రికాని వుడికించాలని. ఆవిడకు కనపడేట్టుగా వాటిని పట్టుకొచ్చి కూర్చొంది.

'ఏర్మలా, నీకు జామకాయంటే పెద్దగా యిష్టంలేదుగా - ఎందుకు ఆ మాట్రిక్‌తో చివాట్లు.'

'అదికాదు ఉషా! లాయకాయ కోస్తుంటే మాట్రిక్ అలా కేకవేస్తుంటే నాకూ కొళ్ళుబుడ్డేస్తుంది. నేను తినకపోతే తిని చేవాళ్ళకిస్తాను.

దానికేంలేగాని, నీ ముఖం అట్లా విచారగ్రస్తమై వుందేమిటి ఉషా!'

'విచారంగాక నా జీవితాని కేముంది నిర్మలా' అంది నిట్టూర్చుతూ.

'అదేమిటి, ఉషా ఇప్పుడే మయింది? 'నేనిప్పుడు, ఉల్లాసంగానే కనిపిస్తున్నాను గాబట్టి నీకలా అనుకొంటున్నావు నిర్మలా. నా విషయం తీరా పూర్తిగా చెప్పాలని ఎన్నాళ్ళనుంచో అనుకొంటున్నా. కాని అవకాశం చిక్కటం లేదు. అందరూ నన్ను మొగుడిని వదలి పెట్టింది అని హేళనగా చెప్పుకొంటున్నారు గదా! నీ చేతనుకూడాటున్నావు నిర్మలా!' అంది మేలంగా నవ్వుతూ

నిర్మలకు మొదటిటరంలో జరిగిన ఆ యువకుడి సంభాషణ జ్ఞాపకం వచ్చింది. ఆ తరువాత ఏమి జరిగిందీ ఆమెకు తెలియదు. 'ఏమీ నేనప్పుడూ దాన్ని గూర్చి ఆలోచించలా, కాని అలా ఎందుకు జరిగింది ఉషా?'.

'మరి నాకథంతా పూర్తిగా చెబుతా, ఓపిగ్గా వినగలవా?' అంది కళ్లనీళ్ళొత్తుకుంటూ.

'ఛీ, అదేమిటి ఉషా మనం యింతస్నేహంగా, సన్నిహితంగా వుంటాం. నీ విషాదగాథ వినేసం ఓపిగ్గా వినలేనను కొంటున్నావా?'

'అదేంకాదులే? అని ఆ పచ్చిక మీద పండుకొని తన విషాదగాథ చెప్పనారంభించింది ఉమ.

"మాదో మధ్యతరగతి కుటుంబం. మానాన్నకు సప్త సంతానం. అందులో ఒక్కడే మొగపిల్లవాడు.

నేను బి. ఎ. తరగతిలో కొచ్చాను. మా అమ్మ బాన్నలకు నా పెండ్లి సమస్య పెద్ద దిక్కులైంది. మేనరికాలు చదువుకొని పైకిరావాలని పట్టుదలతో మా నాన్న మాకనదనికి చదువులు చెప్పిస్తున్నాడు - పున్నీ కొలాం అమ్మి మేము వీది కావాలన్నా లేదకేమాట రాదు.

మా పెద్దనాన్న గారు కోట్టువ్యవహారం మీద ఒక క్లీడయగారి దగ్గర కెళ్లుతూ వుండేవారు. వారిద్దరి పరిచయం పెరిగి మరింత సన్నిహితులయ్యారు.

ఒకనాడు మాటల సందర్భంలో ఆ క్లీడయగారు బి. ఏ లో కొచ్చిన తమ బంధువుల అబ్బాయి ప్రసక్తి తెచ్చాడు. 'వాళ్ళకు ఐదెకరాలు పొలం వుంది. కట్నం తక్కువైనా చదువుకున్న అమ్మాయి, అయితే చేసుకోవాలనుంది అన్నారట."

"ఇంకేం, మా పెదనాన్న ఆయనతో నిన్ను గురించి చెప్పేసుంటారు" అందుకొంది నిర్మల.

'చెప్పటమే ఏమిటి? మా నాన్నదగ్గర కొచ్చి, అన్ని విషయాలూ సరిగ్గా తెలుసుకోవటానికి, ఆలోచించుకోవటానికి వ్యవధికూడా యివ్వలేదు. 'ఇలా తటపటాయిస్తూ కూర్చొన్నారంటే ఆ సంబంధం కాస్తా ఎవరో తన్నుకుపోతారని' తొందర చేశాడు.

'ఐదెకరాలు పొలంవుంది. బి ఏ. చదువుకొంటున్నాడు. ఓ ఐదు వేలు కట్నంయిద్దాం. అదిపెట్టి ఇద్దరూ బి ఏ, ఆపైన యం. ఏ. చదువుకుంటారు' అని ఏమేమో గాలిమేడలు కట్టుకొని, మొత్తంమీద ఆ ఘనమేఘాలమీద పెండ్లి ఖాయపరచారు.'

'ఇంకేముంది, ఆ వేసవి శలవుల్లో శుభ్రపెండ్లి కాస్తా అయిపోయుంటుంది' మధ్యలో మాట కలిపింది నిర్మల.

'అవును ఏప్రిల్ చివరిలో మా పెండ్లయింది. ఆయన్ని బి ఏ. మొదటి సంవత్సరం డిటెయిన్ చేశారని తరువాత తెలిసింది.

రాజకీయాల్లో పాల్గొని తప్పాడన్నారు. అదెంతనిజమో, సరే ఏంచేస్తాం అయినదానికి.

నేనప్పుడు బి ఏ చివరి సంవత్సరం చదువుతున్నా ఏలూరులో. వారిని తీసుకొచ్చి అక్కడే మరల బి. ఏ. మొదటి సంవత్సరం తరగతిలో చేర్పించాను. నా చెల్లెలు సరళకూడా ఆ తరగతిలోనే చదువుతోంది' అని కాస్త ఆగింది ఉమ.

'ఆ తరువాత - అంది నిర్మలకుతూహలాన్ని ఆపుకోలేక.

ఇక్కడనుండే నిర్మలా వారి రంగంతా బయటపడింది. మా చదువుకో ఆటంకమని మా తల్లిదండ్రులు పెండ్లయినా మమ్మలను ఏంచేయక దూరంగానే వుంచారు. అది మా వారికి గిట్టలేదు. పోనీ ఆ విషయం పెద్దవాళ్లకు చెప్పి జరగాల్సిన విధంగా జరిపించుకునే ప్రయత్నమూ చేయలేదు.

వారు కాలేజికెళ్లిపోయేవారు కాదు. నా చదువంటే గిట్టేదికాదు. మా నాన్న నోళ్ళత్రువుగా చూసేవారు. మాట్లాడే వారుకాదు.

నన్ను ప్రతిరోజూ సినిమాకు రమ్మని పోట్లాడేవారు.

కాలేజికి సరిగా, వెళ్ళకపోతే ఎలా గండీ అంటే 'ఇంకా శేషకూడా ఎందుకులే నీవు చదువుతున్నావుగా చేశాన్నుద్ధరించటానికి. నా ముందెళ్ళకూడా చదువు సంగతెత్తద్దు అని కసుకోకేవారు.'

'అవును ఉషా! అతడు మగవాడు. ఏంచేసినా చలామణీ అవుతుంది మీవమాజంలో. నీవు జాగ్రత్తగా చదువుకొంటున్నా, నిన్నేమంటుం దీసమాజం 'అతగాడికి యిష్టంలేకపోతే ఎందుకమ్మా చదువులు ఎవరిని వుద్ధరించడానికి' అని అంటాయి." అని వ్యాఖ్యానించింది నిర్మల.

'ఆ విషయం అలా ఉంచు నిర్మలా! ఇతరులకు తలవొగ్గ దలచుకోలా! మా వారి లీలలు యింకా వున్నాయి. రోజుకొక కేసు వస్తుండేది. 'ఏమండీ మీ అల్లుడు మా అమ్మాయి వెంటబడి ఏమేమో కూశాడట. తగినశాస్తి చేద్దామనుకున్నాం కానీ యింతకూ మీఅల్లుడని తెలిసి ఓపరి మీతో చెప్పిపోవాలని వచ్చాను! ఇలాగే.

నన్నుచూసి, లేడీస్ రూంలో 'ఉష భర్త వాడే అని' ఏమేమో గుసగుసలు చెప్పుకొనేవారు. తలెత్తలేకపోయేదాన్ని.

మా చెల్లెలు సరళ ఒకరోజు ఏడ్చు ముఖంతో యింటికొచ్చింది. 'చూడవే అక్కా, బావ ఎప్పుడూ పోకిరీ చేష్టలే! అసలు క్లాసులకే రాడు. వచ్చాడంటే వెనుక బెంచీల్లో చేరి ఒకటే అల్లరి. అందరూ సరళా వాళ్లబావ అని ఒకటే ఎగతాళి చేస్తున్నారు. తలఎత్తలేకుండా వున్నాను' అని దాని ఏడుపు.

అలాగే బాధపడుతూ ఎలాగో ఆ సంవత్సరం గడచిపోయింది.

నాకు యూనివర్శిటీ పరీక్షలొచ్చాయి. ఒకరోజు నేను పరీక్షకు బయలుదేరితే నేను బజారు కెళ్ళాలి బూట్ పాలిష్ చేయమన్నారు. పరీక్షటైం అయిందని చెప్పా. 'టైం లేదంటావా అని - నా చెంప చెళ్ళుమనిపించారు. నేను గ్రుడ్లనీరు గ్రుక్కుకున్నా, మా అమ్మా వుండబటలేక కల్పించుకొంది. 'ఎందుకబ్బాయి అలా చేయి చేసుకుంటావ్. ఏం చేసిందని. బూట్లు బజారుకు పోయి పాలిష్ చేయించుకోకూడదా' అంది.

'బజార్లో చేయించుకుంటూ! అసలు మీరుకాదూ,మీ అమ్మాయిని ఇలా మాట వినకుండా చేస్తున్నది. సరేలెండి! నేను మాయింటికి వెళ్ళిపోతాను' అన్నాడు. ఆరోజే వాళ్ళింటికి వెళ్ళిపోయారు. అమ్మా, నాన్నకూడా ఏమిపట్టించుకోలేదు."

'ఇక, అప్పటికీ -ఇప్పటికీ రాకపోకలే లేవా' ప్రశ్నించింది నిర్మల.

'అయ్యో, అక్కడితో అయితే బాగుండు ఇంకా చాలా వుంది.

తరువాతి ఒక నెలకు మా అత్తగారు మా ఇంటికి వచ్చింది - మా ఇంటిదగ్గర పదిరోజులువుండి వెళుతుంది పంపించండని. మా నాన్న వారు, మాత్రం ఏం చేస్తారు. పెండ్లి చేసిన తరువాత, ఎప్పటికైనా మారక పోతాడా అనుకొంటుండే వాళ్ళు. సరేలేమ్మని ఓ పదిరోజులు ఉండిరావటానికి నాన్న నన్ను మా అత్తగారింటికి పంపించారు.'

'మీ అత్తగారు, తోడికోడండ్లు అయినామంచివాళ్ళేనా' అడిగిందినిర్మల

'అసలు కథానాయకత్వమే వాళ్ళది. వాళ్ళు మంచి వాళ్ళయితే మావాడు ఇలా తయారై వుండకనే పోదురు. మా బావలు త్రాగి తందనా లాడుతూ, ఒకళ్ళదగ్గర గాకపోతే, ఒకళ్ళదగ్గరైనా సంస్కారం వుండకూడదూ! ఇల్లు ఓ వరకంలా అనిపించింది.

'సరేప్పటికైనా వాడేదిక్కూ, వాడి కంటే యెక్కువ చదివితే నలుగురూ వాడికి చిన్నతనంగాదా! వాడుచెప్పితే వినకుండా చదివేశావు. పోనీ ఇకనైనా మానుకో. నువ్వు ఉద్యోగం చేసినా నలుగురూ ఏమనుకుంటారు' అని ప్రారంభించింది అత్తగారు.

'వారూచదువుకోవాలనే నాకోర్కె. వారు భాధ్యత మరిచి నడుస్తుంటే నేనైనా బాధ్యతగా వుంటుంటే - పెద్దకాపురాలు సంతోషించాలి గాని-యిలా అనటం భావ్యంగా లేదు. ఇప్పుడైనా మించిపోయింది లేదు. వారూ చక్కగా చదువుకోవచ్చుగా యిప్పటినుంచైనా' తరి చెప్పాను.

తమ బోధలు వినకపోయే సరికి నా బాధలకు ప్రారంభోత్సవం చేశారు. ఆరునెల్లూరూ నన్ను సరిగా పలకరించటంలేదు వాళ్ళనే మాటలు నా నోటితో పుచ్చరించాలన్నా అసహ్యంగా వుంటుంది నిర్మలా. మాట మాట్లాడితే 'చదువుకొన్న ముండగదూ, అలాగే నిక్కు-నీలుగుపోతుంది', ఇలాగే నోటికొచ్చినట్లు తిట్టేవారు ;'

వాళ్ల ప్రవర్తన నుగూర్చి వింటూ ఆశ్చర్యపోతున్నది నిర్మల. అల్లాంటి వాళ్లుంటారాఅని. 'అయితే ఆ మధ్యలో మీ వాళ్లెవరూ రాలేదా'అంది.

'మా అత్తా వాళ్లూ గుక్క తిరకుండా యిన్నమొచ్చినట్లు తిట్టేవాళ్లు, నేను అసలేమీ లెక్కచేయకుండా మా వాళ్ళప్రవర్తిస్తాగా అని ఎదురు తెన్నులు జూస్తూండే దాన్ని.

ఒకరోజు రాత్రి భోజనం చేసిన తరువాత రేడియో వున్న గదిలో కూర్చొని ప్రోగ్రాములు వింటూ వసుంటే వింటూ కూర్చున్నా. ఆ గదిలో ఒకమూల నొక పందిరి మంచం, దానికెదటలగా కేసెటో, ఇంకానైపున బీరువా వున్నయ్. నేను పాటలో లీనమై కూర్చొన్నా.

ఇంటిలోనే మా వారు ఆ గదిలోపలికి వచ్చారు. బయట ఎవరో కొట్టిం పెట్టినట్టయ్యింది. వాకు ఒళ్లు గజ గజ వణకటం మొదలైంది. కాళ్ళు వణకుతున్నాయ్. ముచ్చెమటలు పోసినయి. మెల్ల గా కుర్చీలోనుంచి లేచినుంచున్నా.

'ఎందుకిలా తడబడతావ్, పరాయివాడెవరూ కాదులే, నీ మొగుడినే' అన్నారాయన?

ఉమ అలా చెప్పుకు పోతుంటే వింటున్న నిర్మలకు వెనుటలు గ్రమ్మసాగినవి అలాగే గ్రుడ్లప్పగించి వింటూ కూర్చుంది.

తరువాత ఉమ ఇంకా చెప్పసాగింది.

"మనకు వివాహం అయినా మనం కాపురంగా యింకా దూరంగానే వున్నాం. బయట గొళ్లెం పెట్టటం దేనికి' అన్నాను మావారితో భయపడుతూనే.

'మొగుడూ పెళ్ళాల్ని గదిలో పెట్టి తలుపు ఎందుకు వేస్తారోకూడా తెలియనంత పసిపాపాయివా? పొరక్కిన వేషాలెయ్యకు' అన్న మా అత్తగారి మాటలు వినపడ్డాయి బయటనుండి.

నాకప్పుడు బోధపడింది - పదిరోజులుండి వస్తుందని మా అత్తగారు నన్నెందుకు తీసుకొచ్చిందీ.

నాకు భయంతో పాటు ఎక్కడలేని ధైర్యంకూడా వచ్చింది.

'మీ భార్యతో ఉంటానికి మీకు యిలా రహస్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరమే మొచ్చింది? మీరు సత్యంగా సరైన మార్గావలంబులే ఇప్పటికైనా ఏం మించిపోయింది? ఇలా దొంగతనంగా యిలా ఏర్పాటు చేసుకోవటమెందుకు. అన్ని లాంఛనాలతో జరగాల్సిన పద్ధతిలోనే ఏర్పాట్లు చేసుకోవచ్చుగా? అని వారిని ఎన్నో విధాలా బ్రతిమాలా.

'మీరుకనక నన్ను ముట్టుకుంటే, నేనిలాగే కరెంటు ముట్టుకొని చచ్చిపోతాను' అన్నాదాంతో మా వారికి భయంవేసినట్లుంది. అన్నంతపని చేస్తానేమోనని లేనిపోనిది ఖూనీ కేసూ కొచ్చుకొంటుందని భయపడి వాళ్ళింటికి రాలేదు. పేరుకూడా ఆరాత్రంతా నిద్రలేకుండా, అలా కుర్చీలో కూర్చొని జాగారం చేశా!

ఉమ కాస్త ఆగి మరల ఇలాచెప్పింది

'మరుసటిరోజు మా పెదనాన్న గారబ్బాయి నన్ను చూడటానికి వచ్చాడు వాడితో చెప్పటానికి అవకాశమెక్కడిది? జరిగిన విషయమంతా ఓ కాగితం మీద వ్రాసి రహస్యంగా వాడికి చెప్పా. వాడు మరుసటిరోజే ఇంటికి వెళ్ళి ఇదంతా అమ్మా, నాన్నలకు చెప్పాడు. మా నాన్న పోలీసుల్ని వెంట బెట్టుకొని వచ్చారు నన్ను తీసుకెళ్ళటానికి.'

'పోనీలే, మీ నాన్నా వాళ్ళకు మీ అత్తగారి విషయాలు పని స్థరంగా తెలిసాయన్నమాట. పోలీసులేకుండా నిన్నా యింటినుండి బయటికి తీసుకుపోవటం అంత తేలిక కాదు" అన్నాను.

"అప్పుడు మాత్రం మెరలకుండా పంపించారా! అదేంకాదు మా నాన్న పోలీసుల్ని వెంట బెట్టుకొస్తున్నారని ఎవరో ముందుగానే చెప్పారు. మా అత్తగారు తాటకి రూపం దాల్చింది. నా వొంటిమీది నగలన్నీ తీసుకుంది. చివరకు మంగళసూత్రం కూడా తీసుకుంది. అన్నీ తీసుకుంటే, తీసుకున్నారుగాని, మంగళ సూత్రమన్నా వుంచమన్నా. కాని ఆమెగారు మరింత వుగ్రరూపం దాల్చింది. నీవలను మాకేమీ కావు పొమ్మంది. ఇంటినుండి బయటకు గెంటింది. కారెక్కి కొంతదూరం పోయే దాకా మా అత్తగారితిట్లు వినబడుతూనే వున్నాయి.

'అబ్బ! ఇంత నరకాన్ని ఎలా భరించావే ఉషా ఎప్పుడూ నవ్వుతూ హుషారుగా వుండేదానివే. ఆ హుషారు వెనుక దాగివున్న విషాదం ఇంత అని ఎవరికి తెలుసు' అంది నిర్మల.

'నా బాధ అల్లా వుంచు నిర్మలా, నన్నింటికి తీసుకుపోతున్నప్పుడు మా నాన్న ముఖంలో కనిపించిన వేదనతెలుసుకుంటే నాకిప్పటికీ దిగులు, భరించశక్యంగాని బాధ.'

'ఆడపిల్లలకన్న కలిదండ్రులకి అన్నీ బాధలే అనుకొంది నిర్మల, తన పెండ్లిని గూర్చి తల్లి దండ్రిబాధ గుర్తుకు తెచ్చుకుంటూ. 'అప్పటినుండీ మీకూ వాళ్ళకూ ఏమీ సంబంధాలు లేవుగా' అంది.

'ఊహు' కొంచం ఆగినతరువాత మరల చెప్పింది.

'మొదటి టరంలో ఓ సారి మన కాన్వెంటు కొచ్చారు. నాకు తెలుసుగా బాగున్నట్లు తలూపింది నిర్మల.

'ప్రిన్సిపాల్ దగ్గరకొచ్చారు. నన్ను పిలిపించారు. ప్రిన్సిపాల్ దగ్గర 'నాతో వచ్చేసెయ్యకుండి లేకపోతే విడాకులివ్వమనండి. ఇదిగాకపోతే దీని తాతలంటి దాన్ని తీసుకుపోతాను. వుంచుకుంటాను. ఇలాగే ఏమేమో కూశాడు. ప్రిన్సిపాల్ కూడా ఆ మాటలు వినలేక అక్కడ నుండి వెళ్ళిపోమన్నారు. అంతే"

'ఇంతకూ మరి నీకేమి నిర్ణయించుకున్నావు. భవిష్యత్తుని గురించి ప్రశ్నించింది నిర్మల. 'ఏముంది నిర్ణయించుకోవటానికి ఈ ప్రేయినింగు అయిపోయాక ఎక్కడ ఉద్యోగమొస్తే అక్కడ చేస్తాను'.

'అది సరే - భర్తను గురించి'

'అదా, ఆతను తన కున్న చదువుతోనే ఏదో ఒకటి ఉద్యోగం చేసుకొంటూ, నిలకడగా వుండి మంచి నడతతో వుంటే - యిప్పటికీ నాకు అభ్యంతరం లేదు. కానీ అలా నాకు పూర్తి నమ్మకం చిక్కాలి. కానివాడు నాకూ అతనికి ఎలాంటి సంబంధం వుండదు. నా సమస్యలకు కాలమే జవాబు చెబుతుంది!



—చిత్రకారుడు: బి. ఏ. రెడ్డి

తూర్పారపోత

# చట్టాలు అమలుజరగ నంతవరకు స్త్రీల కన్నీటిగాథలు తప్పవు

## చట్టరీత్యా స్త్రీలకు లభించిన హక్కులను విరివిగా ప్రచారం చేయడం, అమలుజరిపించుకోవడం నేడు అత్యవసరం

బహుభార్యాత్వ నిషేధం, వరకట్న నిషేధం మున్నగు చట్టాలున్నప్పటికి అవి అమలులోకి రానందువలన స్త్రీలకు ఈ నాటికీ సమాజంలో అధోగతి తప్పడంలేదు కొందరు స్త్రీలు ఉన్నతవిద్య చదువుకుని సంస్కారం కల్గిఉన్నామనిచెప్పుకుంటూనే నేటిసాంఘిక చటాలకు విరుద్ధంగా ప్రవరిస్తున్నారు. తోటి సోదరికి అన్యాయం చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత మహిళా సమాఖ్య వార్షిక మహాసభలో ప్రతినిధులు కొందరు చెప్పిన ఉదాహరణలను అందలి గుణపాఠాలను రచయిత్రి ఈవ్యాసంలో తెలియ జేస్తున్నారు.

కోడలుని తుదముట్టించేస్తే కుమారుడికి ద్వితీయ వివాహంచేసి కట్నం రాబట్టుకోవచ్చును అనే ఆ మానవమయిన కోరికతో కోడలుని హత్య చేయించిన ఒక కుటుంబగాథ" ఇది. అంటూ ఒక పంజాబు ప్రతినిధి వారకట్న నిషేధచట్టం అమలులో వున్నా మహిళల కన్నీటి గాథలు తప్పలేదంది. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న మహిళా సంఘం ఆ అమాయకురాలి తల్లిదండ్రులకు ఆర్థిక నైతిక సహాయాలు చేసి, ఆ ఆటవికకుటుంబ వ్యక్తుల మీద కేసులు నడిపించి కోర్టులో వారికి శిక్ష పడేటట్లు చేయగలిగాయి. చివరికి ఏం జరిగినా పాంఘిక దౌర్జన్యానికి ఒక స్త్రీ బలికాయి పోయింది.

'బహుభార్యాత్వనిషేధచట్టం రావాలని మహిళలు, మహిళాసంఘాలు, మహిళాభ్యుదయాన్ని తమకోరిన మహానీయులు కొన్నిదశాబ్దాలగాఆందోళన జరిపాయి. పేరందరి కృషి ఫలితంగా ఆ చట్టం అమలులోకి వచ్చింది. కాని ఈ చట్టం వలన లాభపడ వలసిన మహిళలలోకొందరు ఈరోజుల్లోచిట్టుకు వ్యతిరేకంగా వ్యవహరించడం ఎంతో సిగ్గుపడవలసిన పరిస్థితి. తరతరాలుగా సాంఘిక కట్టుబాట్లవలన స్త్రీకి జరుగుతున్న అన్యాయం అలా వుండగా, ఈ సభ్య మహిళలు, ఉన్నత విద్యాభ్యాసంచేసి ఉద్యోగాలుచేస్తూ, చదువు సంస్కారం అలవరుచుకున్నామని చెప్పుకుంటూ, కొందరు మహిళలు తమంతట తాను మరొకసోదరికి న్యాయం చేస్తూ వివాహం మీద వివాహానికి తెలపడం ఎంతో దురదృష్టకరమయిన విషయం. ఈఘటనలు ఈ సభ్య సమాజానికి కనిపిస్తున్నాయి. చదువు సంస్కారంలేని తల్లిదండ్రులు, జీవిత ఒడుదుడుకులకు తట్టుకోలేక, ఆడబిడ్డలను ఏరిండో పెళ్ళివాడికయినా సరే అని మూడు ముళ్ళు వేయించారంటే అర్థం చేసికోవలసు. కాని చదువుకొని, ఆర్థికంగా తన కాళ్ళమీద నిలబడగలిగిన మహిళ. ఇతరులకు దారిచూపవలసింది పోయి మహిళలకే అనమానకరమయిన మార్గాలను అనుసరించడం విచారకలిగిస్తోంది." అన్నది ఒకఆంధ్ర ప్రతినిధి.

### మహిళలకు మహిళలే అన్యాయం చేస్తున్నారు

మహిళలే మహిళలకానికి ఏవిధంగా అన్యాయం చేసున్నారో, చదువుకున్నారనుకుంటున్న స్త్రీలలో సంస్కారం ఎలా వికృతిలు చేస్తున్నదో, ఈ చర్యలన్నీ అరికట్టడానికి మహిళలలో ఎంతో చైతన్యాన్ని కలిగించవలసిన బాధ్యత మహిళాసంఘాల మీద వున్నదో తెలియజేస్తుంది.

"బహుభార్యాత్వ నిషేధచట్టం ప్రకారం గవర్నమెంటు ఆఫీసర్లు ఎవరూ భార్య బ్రతికుండగా ద్వితీయ వివాహం చేసికోకూడదనే ఆంక్ష ఉన్నది వివాహము అనే తంతు జరిపించకుండా ఆరుగురు బిడ్డల తండ్రి అయిన ఒక ఆఫీసరు మరొక స్త్రీతో సేహం ప్రారంభించాడు. ఆ దేవుని అడిగిన భార్యను తన్నడం ప్రారంభించాడు. ఇటు భర్త దౌష్ట్యానికి గురికాలేక అటు బిడ్డలను వదలలేక ఆమె కుమిలిపోయేది. విడిగా తన బిడ్డలతో నివసించడానికి ఏర్పాటు చేసికోడానికి ఆర్థికంగా ఆమె అసహాయ భర్తను వదిలిన స్త్రీ అని పంఘం ఏమిఅపనిందలు వేస్తుందో అనేబెదురు. ఈ పయత్నాన్ని మొగ్గలోనే తుంచివేసింది. ప్రభుత్వం ఆమెకే విధవ యినరక్షణ దొరకదు. భర్త తనంతట తాను ఏవిధమయిన ఏర్పాటుచేయడు. కోర్టుకెక్కడానికి సాహసంగాని, ఆర్థికబలంగానిలేవు ఏమిటి ఆమె భవిష్యత్